ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
గురువారం 23 జనవరి 2025



తారు వేసి.. రాళ్లను సరిచేసి..

» ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కాళ్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): తారు లేకుండా రాళ్లతోనే గుంతలు పూడుస్తున్న వైనంపై 'గోతులే బెటర్ !' అంటూ బుధవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. సీసలి, జక్కరం గ్రామాల వద్ద పైకి లేచిన రాళ్లను తొలగించి, గోతులను శుభ్రం చేసి తారు కలిపిన రాళ్లతో సరిచేశారు. దీనిపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గోతులు ఇక్కడే ఎందుకు పడుతున్నాయి ?

216 జాతీయ రహదారిని పరిశీలించిన నిపుణుల బృందం

నరసాపురం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 216 జాతీయ రహదారిపై తరచూ ఏర్పడుతున్న గోతులను హైవే అథారిటీ, టాటా కంపెనీ నిపుణులు బుధవారం పరిశీలించింది. పాలకొల్లు, మొగల్తూరు రోడ్లల్లో ఏర్పడిన గోతులను, రోడ్డు నిర్మాణంలో వినియోగించిన మట్టి నమునాలను తనిఖీ చేశారు. పంట కాల్వల కారణంగా రోడ్డు దిగిపోకుండా భూమిలో కట్టిన సిమెంట్ దిమ్మలపైన ఆరా తీశారు. పలుచోట్ల మట్టి నమూనాలను సేకరించారు. వీటన్నింటిని అధ్యయనం చేసి, ఒక నివేదికను హైవే అధికారులకు అందించనున్నారు. చించినాడ నుంచి భీమవరం మండలం లోసరి వరకు చేపట్టిన ఈ రోడ్డు పనుల్లో దిగమర్రు నుంచి నరసాపురం లాకుల వరకు, అంబేద్కర్ సెంటర్ నుంచి మిషన్ ఆస్పత్రి వరకు తరచు రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నాయి. వీటివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వివిధ రకాల మెటీరియల్స్‌తో పూడ్చినప్పటికీ గోతులు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. ఇటీవల హైవే అధికారులు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని నిర్ణయించి సాంకేతిక నిపుణులను రప్పించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను టాటా నిర్మాణ సంస్థ చేపట్టింది. 2023లో దీనిని ప్రారంభించారు. ఐదేళ్లపాటు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి. జిల్లాలో చేపట్టిన రోడ్డు మార్గమంతా పటిష్టంగా ఉన్నప్పటికీ కేవలం ఈ కొద్ది మార్గంలోనే గోతులు పడుతున్నాయి. దీంతో దీనిని శాశ్వతంగా పరిష్కరించేందుకు నిపుణులను రప్పించారు.



గోతులకు ప్యాచ్ వర్క్

జేఈఈ మెయిన్ ప్రారంభం

తాడేపల్లిగూడెం రూరల్/ఏలూరు అర్బన్, జనవరి 22(ఆంధ్రజ్యోతి):జాతీయస్థాయిలో ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు ఎన్టీయే నిర్వహించే జేఈఈ మెయిన్ ఆన్‌లైన్ పరీక్షలు బుధవారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవీ పనిచేయకుండా జామర్ల ఏర్పాటుతోపాటు, ప్రతీ అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించారు. పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందే ప్రధాన ద్వారాన్ని మూసివేస్తామని పలుమార్లు ప్రకటించడంతోపాటు, అడ్మిట్ కార్డులో స్పష్టంగా ముద్రించినప్పటికీ, ఇతర ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవడంలో కొన్ని నిమిషాలు ఆలస్యమై పలువురు అభ్యర్థులు పరీక్షకు దూరమయ్యారు. ఇటువంటి ఘటన ఒకటి ఏలూరు సిద్దార్థ క్వెస్ట్ పరీక్ష కేంద్రం వద్ద తారసపడింది. నగరశివార్లలోని మార్కెట్‌యార్డు వి.వి.నగర్‌కు చెందిన డి.శరణ్య అనే విద్యార్థిని ఆటోలో పరీక్షకేంద్రానికి చేరుకునేసరికి ఎన్టీయే విధించిన 'గేట్ క్లోజ్ టైం' ఉదయం 8.30గంటలు ముగిసింది. నిర్ణీత సమయంకంటే పది నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఆ విద్యార్థిని, ఆమె తల్లి ఎంత వేడుకున్నప్పటికీ నిబంధనలు అంగీకరించవని పరీక్ష కేంద్రం నిర్వాహకులు ఆమెను లోపలికి అనుమతించకపోవడంతో కన్నీటిపర్యంతమై వెనుదిరిగింది. జేఈఈ కేంద్రాలకు ఉదయం ఆరు గంటల నుంచే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేరుకోవడం ప్రారంభమైంది. తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం జరిగిన పరీక్షకు 219 మందికి గాను 217 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 221 మందికి గాను 220 మంది హాజరైనట్టు ప్రిన్సిపల్, చీఫ్ సూపరింటెండెంట్ రత్నాకరావు తెలిపారు. పరీక్షలు 30 వరకూ జరుగుతాయని వివరించారు.



ఏలూరులో ఉదయం ఏడు గంటలకే పరీక్ష హాలులోకి వెళ్లేందుకు క్యూ

ఆర్టీసీకి సంక్రాంతి పండుగ ఆదాయం రూ.కోటి

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ ఆర్టీసీకి జోష్‌ను పెంచింది. ఊహించిన దానికంటే ఆదాయం పెరిగింది. ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్ నుంచి జిల్లాకు, తిరిగి 15 నుంచి 21వ తేదీ వరకు జిల్లా నుంచి హైదరాబాద్‌కు 434 సర్వీసులు నడపడం ద్వారా జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల్లో కోటి రూపాయల అదనపు ఆదాయం సమకూర్చుకుంది. 8 నుంచి 13 వరకు 192 ప్రత్యేక సర్వీసుల ద్వారా రూ.43 లక్షలు, 15 నుంచి 21 వరకు 242 సర్వీసుల ద్వారా రూ.57 లక్షల అదనపు ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే సంక్రాంతి సీజన్‌లో 356 సర్వీసులకు రూ.77 లక్షల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే రూ.23 లక్షల ఆదాయం పెరిగింది. సంక్రాంతి సీజన్‌లో పల్లెవెలుగు సర్వీసుల ఆక్యుపెన్సీ 70 శాతం వరకు పెరిగింది. సంక్రాంతి సీజన్ అనుకున్న దానికంటే మంచి ఫలితాలు సాధించడంతోపాటు కోటి రూపాయిలు ఆదాయం పెరిగిందని జిల్లా ప్రజారవాణాధికారి వరప్రసాద్ తెలిపారు.



చిన అమిరం గ్రామ మాజీ కార్యదర్శి అరెస్ట్‌కు ఆదేశం

భీమవరం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి):చిన అమిరం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో రూ.2.74 కోట్లు దుర్వినియోగం చేసిన ఎస్‌కేజీ కృష్ణంరాజును అరెస్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాలు జారీచేశారు. తదుపరి క్రమశిక్షణ చర్యలకు రాష్ట్ర పీఆర్‌ఆర్‌టీ శాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించారు. కృష్ణంరాజు పనిచేసిన కాలంలో నిధుల దుర్వినియోగంపై బుద్ధరాజు రామకృష్ణంరాజు, సత్యసూర్యసుబ్బరాజు ఫిర్యాదు చేశారు. దీనిపై డీపీవో అరుణశ్రీ పర్యవేక్షణలో నర్సాపురం డీఎల్‌పీవో, కార్యాలయ పరిపాలనాధికారి, ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లతో కూడిన టీమ్ విచారణ చేపట్టింది. 2019 నుంచి సెప్టెంబరు 2024 వరకు రికార్డులు పరిశీలించి నిధుల దుర్వినియోగాన్ని నిర్ధారిస్తూ బుధవారం నివేదిక సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కేసుపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

మాధవాయిపాలెం రేవు పాటపై నేడు జేఏసీ సమావేశం

నరసాపురం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి) మాధవాయిపాలెం-సఖినేటిపల్లి రేవుకు మార్చిలో వేలం నిర్వహించేందుకు గురువారం జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం కానుంది. నరసాపురం, సఖినేటిపల్లి ఎంపీపీలతోపాటు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, జేఏసీ సభ్యులు హాజరు కానున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రేవు పాట ప్రారంభ ధర నిర్వహించి ప్రభుత్వ ఆమోదానికి పంపి అనుమతి తీసుకుంటారు. ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చి, మార్చిలో వేలం నిర్వహిస్తామని ఎంపీడీవో రామకృష్ణంరాజు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.90 కోట్ల ఆదాయం వచ్చింది.

త్రిసభ్య కమిటీలు సిద్ధం

- కూటమి పార్టీల మధ్య కుదిరిన సయోధ్య
- అభ్యర్థుల పేర్లతో అధిష్ఠానానికి చేరిన జాబితా
- 122 సహకార సంఘాలకు త్వరలోనే నియామకం
- టీడీపీ నియోజకవర్గాల్లో 70 శాతం ఈ పార్టీకే
- జనసేన నియోజకవర్గాల్లో చెరిసగం..
- బీజేపీకి చోటు కల్పించేందుకు నిర్ణయం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

సహకార సంఘాల్లో త్రిసభ్య కమిటీల ఏర్పాటుకు జాబితాలు సిద్ధమయ్యాయి. జిల్లా నుంచి ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. మూడు పార్టీలు తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య పంపకాలు జరిగాయి. సంక్రాంతి నాటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందని ఆశించారు. జాబితాలు వెళ్లడంలో జాప్యం జరగడంతో నియామకపు ఆదేశాలు రాలేదు.



జిల్లాలో 122 సహకార సంఘాలు ఉన్నాయి. వీటిల్లో జనసేన ఎమ్మెల్యేలు వున్న భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం నియోజకవర్గాల్లో 50 శాతం టీడీపీకి, 50 శాతం జనసేనకు కేటాయించారు. జనసేనకు ఇచ్చిన సహకార సంఘాల్లోనే ఒకటి బీజేపీకి ఇవ్వనున్నారు. టీడీపీ ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకొల్లు, ఉండి, ఆచంట, తణుకు నియోజకవర్గాల్లో 70 శాతం ఆ పార్టీకి, 30 శాతం జనసేనకు దక్కాయి. ఇందులో కొన్ని బీజేపీకి ఇవ్వనున్నారు. మూడు పార్టీలు సంప్రదింపులతో సర్దుబాటు చేసుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా ఎంపిక చేయాలంటూ కూటమి నేతలపై ఒత్తిడి పెరిగింది. చివరి నిమిషం వరకు కొన్ని సంఘాల్లో ఉత్కంఠకు దారితీసింది. ఇతర నియోజకవర్గాలు, రాష్ట్ర స్థాయి నేతలు సిఫారసులు చేశారు. ఫలితంగా త్రిసభ్య కమిటీల్లో పేర్లను ప్రతిపాదించడంపై ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మల్లగుల్లాలు పడ్డారు. అధ్యక్షునిగా టీడీపీ ఉన్న సొసైటీల్లో జనసేన నుంచి ఒక సభ్యునికి అవకాశం ఇచ్చారు. జనసేన అధ్యక్షునిగా ఉన్న సహకార సంఘాల్లో టీడీపీ తరపున ఒక సభ్యుని పేరును సిఫారసు చేశారు.

నీటి సంఘాల్లో అవకాశం పొందిన నాయకులకు, సిఫారసు చేసిన కేడర్‌కు సహకార సంఘాల్లో ప్రాతినిధ్యం లభించలేదు. కొత్తవారికి చోటు కల్పించారు. రైతులు, సభ్యత్వాలు, పార్టీల పట్ల విధేయత, కేడర్‌ను దృష్టిలో ఉంచుకుని కసరత్తు చేశారు. అధిష్ఠానానికి జాబితాలు పంపారు. త్వరలోనే నియామకపు ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ త్రిసభ్య కమిటీలు ఆరు నెలలపాటు పనిచేస్తాయి.

లేసు పార్కుకు ఏదీ పాలకవర్గం

షెడ్యూల్ జారీ చేసి ఆరు నెలలు.. కొలిక్కి రాని వైనం

నరసాపురం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో బాధ్యతలు చేపట్టిన లేసు పార్కు పాలకవర్గం గడువు తీరి ఏడాది గడిచింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తామని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. గత ఏడాది ఆగస్టులో తొమ్మిది మంది డైరెక్టర్ల ఎన్నిక జరగాలి. తొమ్మిది మందిలో చైర్మన్, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి ఎవరన్నది ఇంకా తేలలేదు. దీంతో సంఘాలు ఎన్నికైనా ఆరు నెలలుగా పాలకవర్గం నిరుపయోగంగా ఉంది. ఇటీవల సీతా రాంపురం ప్రాంతంలోని లేసు అల్లికలకు అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. ఈ క్రమంలో సమర్థవంతమైన పాలక వర్గం బాధ్యతలు చేపడితే మళ్లీ పార్కుకు పూర్వ వైభ వం వస్తుందని మహిళలు ఎదురుచూస్తున్నారు. నరసా పురం, మొగల్తూరు, యలమంచిలి, పాలకొల్లు, పోడూరు, వీరవాసరం, ఆచంట, కోనసీమలోని సఖినేటిపల్లి, రాజోలు, మలికిపురం, ప్రాంతాల్లో 50 వేల మంది మహిళలు పార్కు పరిధిలో సభ్యులుగా ఉన్నారు. వీరంతా రెండేళ్లకు ఒకసారి పాలకవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్రస్తుతం పార్కు పరిధిలో 51 సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలన్నీ తొమ్మిది మంది డైరెక్టర్లను ఎన్నుకోవాలి. వీరంతా ఒక ఫెడరేషన్‌గా ఏర్పడి ఒకరిని అధ్యక్షులుగా, మరో ముగ్గురిని ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా ఎన్నుకుంటారు. వీరి పర్యవేక్షణలో పార్కు నిర్వహణ సాగుతుంది. విదేశీ ఆర్డర్లు, స్వదేశీ మార్కెట్‌లో స్టాల్స్ నిర్వహణ వంటివన్నీ వీరే చేస్తారు.

ఎందుకీ సస్పెన్స్

గత ఏడాది ఆగస్టు 2న నోటిఫికేషన్ ఇచ్చారు. ఆగస్టు 28 నాటికి 51 సంఘాలకు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేశారు. పాలక వర్గం ఎన్నిక ఇంకా పెట్టలేదు. దీంతో 51 సంఘాల్లో ఎన్నికైన తొమ్మిది మంది సభ్యులకు ఎటువంటి అధికారాలు లేకుండా పోయాయి. బైలా ప్రకారం ఫెడరేషన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయితే గాని నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు వీల్లేదు. దీంతో ప్రస్తుతం పార్కు మేనేజర్ పర్యవేక్షణలో నిర్వహణ సాగుతోంది. పాలకవర్గ ఎన్నికను ఎందుకు నిర్వహించడం లేదన్నది సస్పెన్స్‌గా మారింది.



సబ్ జైలుకు స్థలాన్వేషణ

- తాడేపల్లిగూడెంలో ఏర్పాటుకు నిర్ణయం
- రక్షణ లేదని 2016లో ఇక్కడి సబ్ జైల్ మూసివేత
- రిమాండ్ ఖైదీలు తణుకు తరలింపు
- తాజాగా మూడెకరాలు చూడాలని కలెక్టర్ ఆదేశాలు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి):తాడేపల్లిగూడెంలో సబ్ జైలు ఏర్పాటుపై అధికారులు దృష్టి పెట్టారు. బ్రిటిష్ వారి హయాంలో ఇక్కడ నిర్మించిన సబ్ జైలు ఒక వెలుగు వెలిగింది. ఎంతో మంది ఖైదీలకు ఆశ్రయం కల్పించింది. కాల క్రమేణా రక్షణ పరంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. 2016లో ఈ సబ్ జైలు నుంచి ఓ అంతరాష్ట్ర దొంగ తప్పించుకోవడంతో జిల్లా జైలు అధికారులు ఉలిక్కిపడ్డారు. రిమాండ్ ఖైదీలను వెంటనే తణుకు సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి తాడేపల్లిగూడెంలో రిమాండ్ పడిన ఖైదీలను తణుకు సబ్ జైలుకు తరలిస్తున్నారు. తాడేపల్లిగూడెంలో ఆర్డీవో కార్యాలయం, డీఎస్పీ కార్యాలయంతోపాటు, జిల్లా కోర్టు ఏర్పాటు చేయడంతో ఇక్కడ సబ్ జైలు అనివార్యమైంది. ఈ సబ్ జైలు ప్రాంతాన్ని జిల్లా అడిషినల్ కోర్టుకు వినియోగించుకోవాలని జిల్లా జడ్జిలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త సబ్ జైలు ఏర్పాటుకు మూడెకరాల స్థలం చూడాలని జిల్లా కలెక్టర్ నాగరాణి తహశిల్దార్ ఎం.సునీల్‌కుమార్‌కు ఆదేశాలు జారీచేశారు.

జిల్లా కలెక్టర్ బైక్ ర్యాలీ

భీమవరం టౌన్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమవరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించగా కలెక్టర్ నాగరాణి బైక్ డ్రైవ్ చేశారు. ఈ నెల 22 నుంచి మార్చి 8 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు.





తెల్లబంగారం వెలవెల

ధర లేక కుదేలైన పత్తి రైతులు
చేలల్లోనే పంట వదిలివేస్తున్న వైనం
వ్యాపారులు సిండికేట్..
వారు నిర్ణయించిన ధరలకే అమ్మాలి
అప్పులు పాలవుతున్న రైతులు

బుట్టాయగూడెం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రైతులకు సిరులు కురిపించిన పత్తి పంట నేడు ధరలు లేక వెలవెలబోతున్నది. తెల్లబంగారంగా పిలవబడుతూ సిరులు కురిపించిన పత్తిపంటకు నేడు కనీసం కూలిరేట్లు కూడా రాకపోవడంతో రైతులు సాగుచేసిన పంటను చేలల్లోనే వదిలివేస్తున్న పరిస్థితి. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను అదుపులో ఉంచుకుని రైతులను నిలువునా ముంచుతున్నారంటూ రైతులు గగ్గోలు పెడుతున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులు గిట్టుబాటు ధరలకు కొనరు. బయట నుంచి వచ్చిన వ్యాపారులు ఎవరైనా ధరలు పెంచితే ఊరుకోరు. అమ్మ పెట్టదు అడుక్కు తిన నివ్వదు అన్నట్లుగా ఉంది వీరి తీరు. ఎకరాకు 20 నుంచి 25 వేల రూపాయల వరకు నష్టపోతు న్నామని రైతులు తెలియ జేస్తున్నారు. ధరలు పెంచమని వ్యాపారులను అడిగినా ప్రయోజనం ఉండటం లేదని, పంటలో నాణ్యత లేదని ధరలను మరింతగా దిగ జారుస్తున్నారని వాపోతున్నారు. వ్యాపారులు గ్రామాల్లో తిరుగుతూ సొంత కాటాల్లో పంటను కొంటూ తూకాల్లోను మోసాలకు పాల్ప డుతున్నట్లు రైతులు గగ్గోలు పెడుతున్నారు.అప్పులు చేసి పంటను సాగుచేసిన రైతులు వడ్డీలు పెరుగు తుండటంతో వచ్చినకాడికి పంటను అమ్మి అప్పులు తీరుస్తున్నామని వాపోతున్నారు. వ్యాపారులు సన్న, చిన్నకారు రైతులకు ముందుగానే పెట్టుబడులు పెట్టి తర్వాత తాము నిర్ణయించిన ధరలకే పంటను కొనుగోలు చేస్తారు. నూటికి మూడు రూపాయలకు పైగానే వడ్డీ వసూలు చేస్తున్నారని అప్పులు తీసుకున్న రైతులు చెబుతున్నారు. తక్కువ ధరలకు పంటను అమ్మడం ఇష్టంలేని రైతులు పంటను ఇళ్లలో దాచి ఉంచారు.

అధికులు గిరిజన రైతులే

మండలంలో అధికారుల లెక్కల ప్రకారం 654 ఎకరాల్లో పత్తిపంటను సాగుచేయగా అధికులు గిరిజన రైతులే ఉన్నారు. ధరలపై ఎంతో ఆశతో పంటను సాగుచేసిన రైతులకు చివరకు నిరాశే మిగులుతోంది. వ్యాపారులు పెట్టుబడులు పెడతారు. రైతుల నుంచి నూటికి 3 నుంచి 3.50 రూపాయల వరకు వడ్డీని వసూలు చేస్తారు. తీరా పంట చేతికి వచ్చాక వారు చెప్పిన ధరలకే పంట అమ్మాలంటారు. వేరేవారు కొంటామంటే ఊరుకోరు. గత్యంతరం లేక వ్యాపారులు చెప్పిన ధరలకే పంట అమ్ముకుని నష్టపోవాల్సి వస్తుంది.

సిండికేట్ అయి దోపిడీ

పత్తి పంటను కొనుగోలుచేసే వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను తొక్కి పెడుతున్నారని గిరిజన రైతులు వాపోతున్నారు.క్వింటా పత్తిని స్థానిక వ్యాపారులు 6,200 నుంచి 6,500 రూపా యల వరకు కొనుగోలు చేస్తుంటే తెలంగాణ ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు 7500 రూపాయల వరకు కొంటున్నారని వారిని స్థానిక వ్యాపారులు అడ్డుకుంటు న్నారని తెలియజేస్తున్నారు. దీంతో బయట ప్రాంతాల వ్యాపారులు గ్రామాలకు రావడం లేదని వాపోతున్నారు.

తూకాల్లో మోసాలు

పంటను కొనుగోలు చేసేటపుడు వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. కాటాలను ఫోన్ ద్వారా కూడా కంట్రోల్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. క్వింటా పత్తిని అమ్మితే 5 నుంచి 7 కేజీల వరకు మోసపోవడం జరుగుతుందని వాపోయారు. తాము తెచ్చిన కాటాలపై పంటను కొనుగోలు చేయరని అలా చేయాలంటే ధరల్లో తేడాలు ఉంటాయని వ్యాపారుల కాటాలపైన మరో ధర ఉంటుందని తెలిపారు. పెట్టుబడులు పెట్టడంతో వారి మాట కాదనలేక అమ్మకాలు జరుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.35 వేలు నష్టపోయా..



నాలుగు ఎకరాల్లో పత్తిపంట సాగు చేశాను. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా 2 ఎకరాల్లో పంట ఎండిపోయింది. మిగిలిన రెండు ఎకరాల్లో ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్ళ దిగుబడి వచ్చింది. ఎకరాకు రూ.25 నుంచి 35 వేలు వరకు పెట్టుబడి పెట్టాను. ప్రస్తుతం క్వింటా రూ.6200 నుంచి రూ.6500 వరకు కొంటున్నారు. రెండు ఎకరాల్లో 6 క్వింటాళ్ళ పంట రాగా 70 వేల వరకు పెట్టుబడి పెట్టాను. చివరకు 35 వేల వరకు అప్పులపాలయ్యా. సత్తుపల్లి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు రూ.7500 వరకు కొనుగోలు చేస్తున్నారు.

కొవ్వాసి వెంకటేశ్వరావు, రైతు, అంతర్వేదిగూడెం

కొబ్బరి కళకళ..



కొబ్బరి రైతులకు సిరుల పంట
ఊపందుకున్న దేశీయ ఎగుమతులు
ఉత్తరాదిన నూనె కంపెనీల నుంచి డిమాండ్
తమిళనాడులో తగ్గిన దిగుబడి
ధరలు మరింత పెరిగే అవకాశం

పాలకొల్లు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : కొబ్బరి ధరలు రైతు మోములో ఆనందం నింపుతున్నాయి. పూర్వ పశ్చిమగోదావరి జిల్లాలో రైతువారీ కొనుగోలు ధరలు వెయ్యి కాయలు రూ.12 నుంచి 13 వేలు ఉండగా పాత తూర్పుగోదావరి జిల్లాలో వెయ్యి కాయలు ధర రూ.15 నుంచి 16 వేలు ఉంది. దిగుబడి సైతం ఆశించిన మేర ఉండటంతో కొబ్బరి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా గత మూడేళ్లలో కొబ్బరి మార్కెట్ ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఒక దశలో ధరలు పతనమై కొబ్బరి తోటలు ఉనికికే ప్రమాదం ఏర్పడు తుందని అంచనా వేశారు. అయితే 2024 జులై నుంచి ధరలు పెరుగుతూ వచ్చాయి.

ఇతర దేశాలు,రాష్ట్రాలకు ఎగుమతులు

తమిళనాడులో కొబ్బరి దిగుమతులు మందగించాయని వర్తకులు చెబుతున్నారు. కేరళ, కర్ణాటక ప్రాంతాల కొబ్బరితో పోలిస్తే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొబ్బరికి నాణ్యత ఉంది. ఈ ప్రాంత కొబ్బరి కాయలు నిల్వకు ఆగడమే కాకుండా ఎండు కొబ్బరి దిగుబడి అధికంగా వస్తుంది. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆటకపై నిల్వవేసిన కొబ్బరి కాయలు ఏడాది పాటు పాడవ్వకుండా ఉంటాయి. దీంతో ఉభయగోదావరి జిల్లాలు నుంచి దేశీయంగా కొబ్బరి ఎగుమతులు ఊపందు కున్నాయి. కురిడీ కొబ్బరి కాయలు చైనాకు ఎగుమతి అవుతున్నాయి. ముదుపెన్నడూ లేని విధంగా గండేరా కురిడీ కొబ్బరికాయలు రూ.22 వేలు ఉంది. కురిడీలో రెండవ రకం (గడ్డగడ్డ) కాయలు రూ. 19 వేలు ఉంది. డిల్లీ క్వాలిటీ పచ్చి కొబ్బరి ఎగుమతి ధర వెయ్యి 19 వేలు ఉండగా 70-80 బత్తీల ధర రూ.13 వేలు ఉంది. నెంబరు కాయ (చిన్నకాయ) రూ.11 వేలు ఉంది. రిటైల్ మార్కెట్‌లో 28 సైజు ఒక కాయ రూ.28 ధర పలుకుతోంది.

ఉగాది నాటికి ధరలు పెరిగే అవకాశం

చైనాతో పాటు ఇతర దేశాలకు కొబ్బరి ఎగుమతులు ఊహించిన స్థాయి కంటే పెరగగా దేశీ యంగానూ డిమాండ్ పెరగడంతో వచ్చే ఉగాది నాటికి ధరలు మరింతగా పెరుగుతాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పలు ఉత్తరాది కోకోనట్ ఆయిల్ కంపెనీలు రోజుకి 5 వందలు టన్నుల ఎండు కొబ్బరిని కొనుగోలు చేస్తున్నాయి. కొబ్బరి నూనెను తల నూనెగా వాడటమే కాకుండా కేరళ దక్షిణాది ప్రాంతాలతో పాటు పలు ఉత్తరాది ప్రాంతాల్లో తాజా కొబ్బరి నూనెను వంట నూనెగా వినియోగిస్తున్నారు. వంట నూనెల ధరలు సలసలా కాగుతున్న పరిస్థితుల్లో కొబ్బరి నూనె వినియోగం పెరిగిందని చెబుతున్నారు. ఎండుకొబ్బరిని పలు పిండి వంటలతో పాటు వంటల తయారీలోనూ వినియోగిస్తారు. దక్షిణాదిలో కొబ్బరి చట్నీలకు, ఉత్తరాదిలో కొన్ని రకాల కర్రీలు తయారు చేస్తారు. ఉభయగోదావరి జిల్లాలలో కొబ్బరికి పూర్వ వైభవం వస్తుందని రైతులు బావిస్తున్నారు. మొన్నటి వరకూ కొబ్బరి తోటలను తొలగిస్తూ వస్తున్న రైతులు ఇప్పుడు కొబ్బరి సాగుపై మక్కువ చూపిస్తున్నారు. వచ్చే రెండు, మూడు నెలల్లో రైతువారీ కొబ్బరి ధరలు వెయ్యి కాయలు రూ.18 వేలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

• ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాలి



కొబ్బరి రైతులకు కేరళ, తమిళనాడు తరహాలో ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందచేస్తే కొబ్బరి సాగు విస్తీర్ణం పెరుగుతుంది. గత దశాబ్ద కాలంలో జిల్లాలో కొబ్బరి సాగు విస్తీర్ణం ఘననీయంగా తగ్గింది. దింపు కార్మికుల కొరత, మరో వైపు తెగుళ్ల బెడద,కిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి రైతులు నిరుత్సాహంగా ఉన్నారు. ప్రభుత్వం సబ్సీడీపై ఎరువులు అందించడంతో పాటు హైబ్రిడ్ కొబ్బరి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుంది.లేదంటే 2030 నాటికి కొబ్బరికాయ చెట్టు వద్దే రూ.30 అమ్మినా ఆశ్చర్యపోనక్కరలేదు.

మైగాపుల రాంబాబు, కొబ్బరి వర్తకుడు, మట్టపర్రు

ఉత్సాహంగా అపుస్మా క్రీడాపోటీలు



క్రీడాజ్యోతితో అపుస్మా సభ్యులు

ఏలూరు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఏలూరుజోన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామరాజు స్టేడి యంలో బుధవారం, గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహిం చారు.క్రీడాపోటీలను ఏలూరు జోన్ అధ్యక్షుడు కె.వెంక టేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. స్పోర్ట్స్‌మీట్‌ను శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత అపుస్మా, రాష్ట్ర జనరల్ కార్యదర్శి ఎంబీఎస్ శర్మ, రీజనల్ అధ్యక్షుడు గున్నం బుల్లబ్బాయ్ క్రీడా సంబరాలను క్రీడా జ్యోతితో వెలిగించి ప్రారంభించారు. ఏలూరు జోన్ పిఎస్టీలు, కె.వి.ఆర్,సతీష్, కె.శేఖర్లు మాట్లాడారు. అపుస్మా ప్రైవేట్‌స్కూల్ నుంచి 30 స్కూళ్ళు, 2 వేలమంది విద్యార్థులతో జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను రెండురోజులు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడాపోటీలను నిర్వహించారు. కె.చంద్రశేఖర్‌రావు, కడియాల విజయలక్ష్మి, ఎస్.ఆర్.కె ప్రసాద్, కె.వినోద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్‌ఆర్‌కెఆర్‌లో జాతీయ గో-కార్ట్ పోటీలు

భీమవరం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : భీమవరం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు జాతీయ స్థాయిలో ఎస్‌ఆర్‌కెఆర్ గో-కార్ట్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు బుధవారం విడుదల చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కె.సురేష్‌బాబు మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరిగే ఈ పోటీలను గురువారం ఉదయం కళాశాల సెక్రటరీ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు.

ఇప్పటికే పోటీల్లో పాల్గొనేందుకు పలు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి బృందాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయన్నారు. పోటీల్లో విజేతలకు రూ. 3 లక్షల వరకు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. కో-ఆర్డినేటర్స్‌గా వ్యవహరిస్తున్న అధ్యాపకులు మురళీకృష్ణమరాజు, ఎస్ఎస్‌కె వర్మ, డాక్టర్ ఐఆర్‌పీ వర్మ, రాజేంద్రప్రసాద్, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ టెక్ జెట్ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభం

నూజివీడు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ నూజివీడు క్యాంపస్ పరిధిలో ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయస్థాయి సాంకేతికోత్సవం టెక్‌జెట్ 25 అధికారిక వెబ్‌సైట్‌ను నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, డాక్టర్ అమరేంద్ర కుమార్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణాన్ని పెంపొందించటంలో టెక్‌జెట్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. దాదాపు 5 వేలమంది విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని, టెక్‌జెట్-25లో భాగంగా రోబోటిక్స్, కోడింగ్, హ్యాక్‌థాన్ తదితర అంశాలపై ప్రదర్శనలు ,ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. విజేతలకు రూ.5 లక్షలు విలువైన ప్రైజ్‌మనీతో పాటు సర్టిఫికెట్‌లను ఇస్తామన్నారు. సాంకేతిక నైపుణ్యాల ప్రదర్శనకు ఈ ఉత్సవాలు ఉపయోగపడతాయని చెప్పారు. ట్రిపుల్‌ఐటీ ఏవో డాక్టర్ లక్ష్మణరావు, జ్యోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఊరట



ఇకపై కనీస వేతనం రూ.300
రోజువారీ పనిగంటల పెంపు
ప్రత్యేక కమిటీతో నిరంతర తనిఖీలు

ఏలూరు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం వేతనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై రోజువారీ వేతనం రూ.300 ఖచ్చితంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయితే వేతన దారులు రోజుకు కనీసం 5 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఎంత సమయంలో ఏఏ పనులు చేపట్టారనే అంశాలను జిల్లాస్థాయిలో వేతన పర్యవేక్షణ విభాగం పర్యవేక్షిస్తోంది. సర్కార్ నిర్ణయంతో జాబ్ కార్డుదారులకు లబ్ధి చేకూరనుంది.

బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట

గత వైసీపీ ప్రభుత్వహయాంలో ఉపాధి హామీ పనుల్లో బోగస్ మస్టర్ల వ్యవ హారం సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. పనికి రాకపోయినా వారికి హాజరువేసి వేతనాలు స్వాహా చేశారు. ఈ అవినీతి, అక్రమాలు సామాజిక తనిఖీలు, గ్రామసభల్లో అనేక ప్రాంతాల్లో వెలుగు చూశాయి. వేతనదినాలు దుర్వినియోగం కావడంతో పనిచేసిన కూలీలకు పూర్తివేతనం అందలేదు. దీంతో ఉపాధిపనుల్లో అక్రమాలను అరికట్టడానికి జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ పనిచేసేలా నిబంధనల్లో మార్పు చేశారు. పనిప్రదేశాల గుర్తింపులో ముందుగా అంచనాలు రూపొందించాలి. నేలస్వభావం, కూలీలకు పనిచేసేందుకు అనువుగా ఉందా ? లేదా? అనేది గుర్తించాలి.

జిల్లాను యూనిట్‌గా తీసుకుని వేతనదారులకు పనులు కల్పించాలి. పనివేళల్లో మార్పులు చేయాలి. సాంకేతిక సహాయకులు నిత్యం పనులను పర్యవేక్షించాలి. ఎంపీడీవో, ఏపీడీ, ఏపీవోలు తప్పనిసరిగా మస్టర్లు తనిఖీ చేయాలి. పనివేళలు, కూలీలు చేసిన పనుల కొలతలు పారదర్శకంగా లెక్కించాలి. పనివేళలు పెంచడంతో పాటు ఖచ్చి తంగా గిట్టుబాటు వేతనం అందించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని, ప్రస్తుతం ఏలూరు రూరల్ మండలంలో 15 గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని, ఏపీవో హబీబ్ బాష తెలిపారు.

నేడు పోలవరం పరిశీలనకు జలవనరుల మంత్రి నిమ్మల

పోలవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు గురువారం పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు రానున్నారు. డయాఫ్రంవాల్ నిర్మాణంలో ప్లాస్టిక్ కాంక్రీట్ వినియోగంపై రాష్ట్ర జలవనరుల శాఖ, కేంద్ర జలశక్తి సంఘం, విదేశీ నిపుణుల స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో మంత్రి పర్యటన ఆసక్తి కరంగా మారింది. ఉదయం 10 గంటలకు పోలవరం ప్రాజెక్టుకి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలిస్తారు. భోజనం అనంతరం 2.30 గంటలకు విజయవాడ వెళతారు.

26న రాష్ట్ర స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలు

గొల్లపూడి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 26న 6వ తరగతి నుంచి టెన్త్ విద్యార్థులకు వడ్లమూడి బ్రదర్స్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మేధ 2025 పేరుతో క్విజ్, వ్యాసరచన, కథల పోటీలు నిర్వహించనున్నట్టు ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ వడ్లమూడి రామకృష్ణ తెలిపారు. వివరాలకు 94903 36550 నంబర్‌లో సంప్రదించాలన్నారు.





నాటకంలోని సన్నివేశాలు



ఆసక్తిగా తిలకిస్తున్న మహిళలు

అలరించిన లవకుశ నాటకం

ఉండి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉండి మండలం కోలమూరులో సంతాన గోపాలస్వామి ఆలయంలో ముక్కోటి, ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా సురభి నాటకాలను ఏర్పాటు చేశారు. బుధవారం లవకుశ నాటకంను శ్రీవినాయక నాట్యమండలి (సురభి) బృందం వారిచే ప్రదర్శించారు. శ్రీరాముడి పట్టాభిషేకం, సీతమ్మను అనుమానించి అడవిలో వదిలి వేయడం, వాల్మీకి ఆశ్రమానికి చేరడం, లవ కుశల జననం వంటి సన్నివేశాల్లో కళాకారులు తమ నటనతో ఆసక్తి కలిగించారు. ప్రేక్షకులు చప్పట్లతో అభినందించారు. సెట్టింగ్‌లు, ఆర్ట్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వేణుగోపాలరావు దర్శకత్వంలో ప్రదర్శించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విపరీతమైన చలిలో కూడా ప్రేక్షకులు నాటకాలను వీక్షించేందుకు విచ్చేశారు. యువతీయవకులు కూడా ఆసక్తిగా నాటకాలను తిలకించడం గమనార్హం.. ప్రజల ఆదరాభిమానాలు చూసి కళాకారులు మరీ ఉత్సాహంగా నటించారు. ఆలయకమిటీ ఛైర్మన్ నంబూరి బదరీ నారాయణరాజు, మంతెన రామరాజు, రుద్రరాజు రవికుమార్‌రాజు, పేరిచర్ల శ్రీనివాస రాజు, అప్పలరాజు, నంబూరి బలరామరాజు, నరసింహరాజు, కేవీ రాజు, ముదునూరి సతీష్ రాజు గ్రామపెద్దలు నాటకాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.



చింపాంజీ వచ్చింది.. కోతులు పరార్..

అన్నదాతల ఐడియా..
వేషంతో కోతుల బెడదకు చెక్

కోతల బెడద నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకోటానికి రైతులకు ఒక ఐడియా వచ్చింది. గ్రామంలోని ఒక వ్యక్తికి చింపాంజీ వేషం వేసి చేలల్లో తిప్పుతున్నారు. చింపాంజీ వేషాన్ని చూసిన కోతులు కుయ్యో మొర్రో అంటూ ఆ ప్రాంతం వదిలి పరుగులు తీస్తున్నాయి. పోలవరం గ్రామంలో కొంత మంది రైతులకు వచ్చిన ఈ ఆలోచన మంచి ఫలితాలు ఇస్తున్నట్లు చెపుతున్నారు. మండలంలో రబీలో సుమారు 10 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయ్యింది. అన్ని గ్రామాల్లో మొక్కజొన్న రైతులు కోతుల బెడదతో తీవ్ర కష్ట నష్టాలను ఎదుర్కొంటున్నారు. కోతుల మందలు మొక్కజొన్న చేలలో పడి కండెలు విరిచి పంట ధ్వంసం చేస్తున్నాయి. కోతులకు హాని తలపెట్టకూడదనే సెంటిమెంట్ వల్ల వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో రైతులు ప్రజలు నరకయాతన పడుతున్నారు. కోతుల నుంచి పంట ఎలా కాపాడుకోవాలో రైతులకు దిక్కుతోచని పరిస్థితి.. కుటుంబాలు మొత్తం ఉదయం నుంచి పొద్దుకూకే వరకు మొక్కజొన్న పంటను కాపలా కాసుకుంటున్నారు. పోలవరం గ్రామంలో చింపాంజీ ఐడియాతో కోతులు పరారవుతుండడడంతో ఇప్పుడు రైతులందరూ తాము కూడా చింపాంజీ డ్రస్ తెచ్చుకొని కోతుల బెడద నుంచి పంటను కాపాడుకుంటామని అంటున్నారు.

-చాట్రాయి (ఆంధ్రజ్యోతి)

క్యాంపస్ ఉష్..!

ఉద్యోగ ఎంపికల్లో ఈసారీ నిరాశే..
ఇంజనీరింగ్ విద్యార్థులకు గడ్డుకాలం
ఉమ్మడి జిల్లాలో రెండేళ్లలో 18 వేల మందికిపైగా నిరుద్యోగులు



భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ చదివే విద్యార్థుల సంఖ్య పెరిగింది. కానీ ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతూ వస్తున్నాయి. గత ఏడాదిలాగానే ఈ ఏడాది క్యాంపస్ ఎంపికలో విద్యార్థులకు నిరాశే మిగిలింది. వేలల్లో ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని విద్యార్థులు బయటకు వస్తుంటే వందలలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటున్నాయి. దీంతో ఇంజనీరింగ్ నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. వారిలో నిరుత్సాహం నెలకొంటుంది. రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ రంగం ఇలానే ఉంటే ఆ కోర్సు పూర్తి చేసుకునే విద్యార్థుల పరిస్థితి ఏమిటనే ఆలోచన మొదలైంది.

ఈ రెండేళ్లలో 18 వేల మంది నిరుద్యోగులు

ఉమ్మడి జిల్లాలోని 15 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏడాదికి మేనేజ్‌మెంట్, కన్వీనర్ కోటాలో 11 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతున్నారు. 2024 సంవత్సరంలో 9 వేల మంది విద్యార్థులకు పైగా బయటకు వచ్చారు. వారిలో వెయ్యి మందిలోపు విద్యార్థులకు మాత్రమే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికయ్యారు. 8 వేల మంది విద్యార్థులు బయట ఆన్‌లైన్ ఇంటర్వ్యూల్లో ఎంపికల కోసం కుస్తీ పడుతూ అతి తక్కువ మంది ఉద్యోగాలు సాధించగలుగుతున్నారు. ఇక 2025లో బయటకు వచ్చే ఇంజనీరింగ్ విద్యార్థుల బాచ్ ఈ జనవరి లోపులోనే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికై ఉండాలి. అలాంటిది ఈ బ్యాచ్ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు కళాశాలలకు కంపెనీలు పెద్దగా రాలేదు. వచ్చిన కొన్ని కంపెనీలు పదుల సంఖ్యలోనే ఎంపికలు చేసుకున్నారు. దీంతో ఈ ఏడాది ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు వందల సంఖ్యలోనే ఉద్యోగాలకు పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ లెక్కన ఈ రెండేళ్ళలోనే 18 వేల మందికి పైగా ఇంజనీరింగ్ పూర్తిచేసి నిరుద్యోగులుగా ఉన్నారు.

కరోనా సమయంలోను ఉద్యోగాలు

కరోనా ఉధృత సమయం అయిన 2020, 2021 సంవత్సరాల్లోను ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలను అందుకోగలిగారు. జిల్లాలో 9 వేల మంది వరకు ఇంజనీరింగ్ కోర్సు ఏడాదికి పూర్తి చేస్తే 3 వేలకు పైగా విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధించారు. అది కూడా మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు వచ్చాయి. పేరొందిన ఇంజనీరింగ్ కళాశాలల్లో 50 శాతం పైగా విద్యార్థులకు క్యాంపస్ ఉద్యోగాలు అందించారు.

2023 నుంచి సాఫ్ట్‌వేర్ స్లో

2023 సంవత్సరం నుంచి సాఫ్ట్‌వేర్ రంగం స్లో అయ్యింది. పెద్ద కంపెనీలలో ప్రాజెక్టులు తగ్గుతూ రావడంతో ఉన్న ఉద్యోగులతో సరిపెట్టుకునే విధానంలోకి వచ్చేశారు. కొన్ని కంపెనీలు మాత్రమే కొంత వరకు కొత్త ఉద్యోగాలు ఇస్తూ వస్తున్నారు. దీంతో వేల ఉద్యోగ అవకాశాలు వందలుగా మారాయి. గతంలో కంపెనీ హెచ్‌వోడీలు వంటి వారి రికమెండేషన్‌లతో ఉద్యోగాలు కొత్త వారికి లభించేవి. ఆ విధానాలకు పూర్తిగా మూతపడింది.

ఈ ఏడాది 90 శాతం సీట్లు భర్తీ

రెండేళ్ళుగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు సరిగా లేకపోయినా ఇంజనీరింగ్ చదువుకునేవారి సంఖ్య పెరిగింది. 2023 విద్యా సంవత్సరంలో జిల్లాలో 70 శాతం పైగా కళాశాలల్లో సీట్లు భర్తీ అయ్యాయి. 2024 విద్యా సంవత్సరంలో 90 శాతం వరకు సీట్లు భర్తీ అయ్యాయి. డిగ్రీ కన్నా ఇంజనీరింగ్‌పైనే విద్యార్థులు మక్కువ చూపారు.

• ప్రాజెక్టులు తగ్గిపోయాయి

ఇంటర్నేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పెద్ద ప్రాజెక్టులు రెండేళ్ళుగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం చిన్న ప్రాజెక్టులే ఉంటున్నాయి. అందువల్ల కొత్త వారిని తీసుకోవడానికి కంపెనీలకు వీలుకావడం లేదు.

- శ్రీరామ్మూర్తి , సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

• రెండేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నా

మరో రెండు నెలలు గడిస్తే ఇంజనీరింగ్ పూర్తిచేసి రెండేళ్లవుతుంది. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపిక చేయలేదు. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలకు ఎన్ని అటెండ్ అయినా రిజక్ట్ అవుతున్నాయి. రెండుసార్లు మూడు నెలల కంప్యూటర్ కోర్సులు చేశాను.ఇంకా ఉద్యోగం రాలేదు.

- మనీష్ , ఇంజనీరింగ్ విద్యార్థి





యలమంచిలిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల

రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

మంత్రి నిమ్మల రామానాయుడు

యలమంచిలి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆరు నెలల కాలంలో పాలకొల్లు నియోజకవర్గంలోని 60 గ్రామాల్లో రూ.100కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. యలమంచిలి, ఊటాడ, అడవిపాలెం గ్రామాల్లో కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రెయిన్‌ల నిర్మాణ పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం శిలాఫలకాలను ఆవిష్కరించారు. మూడు గ్రామాల్లో కార్యక్రమాలకు మంత్రి రామానాయుడు స్వయంగా బైక్ నడుపుతూ ప్రజలను పలకరిస్తూ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఏటిగట్టు పటిష్టతకు శాశ్వత చర్యలు చేపట్టి ఈ ప్రాంత ప్రజలను వరద ముంపు నుంచి కాపాడతామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. . గత ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులను కాజేసి సర్పంచులను భిక్షమెత్తుకునేలా చేస్తే. నేటి కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులిచ్చి పంచాయతీ పాలకవర్గాలను తలెత్తుకునేలా చేసిందన్నారు. గత ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని రూ.16వేలకు తగ్గించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే హెక్టారుకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.25వేలకు పెంచామన్నారు. కార్యక్రమాల్లో సర్పంచులు బర్రే మేరీ, బుడితి జయరాజు, ఎంపీటీసీ సభ్యురాలు చిలుకూరి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మంత్రి సమావేశం

పాలకొల్లు టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీలో అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులకు బుధవారం లయన్స్ క్లబ్‌హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో 150 మంది వరకు శిక్షణకు అభ్యర్థులు వస్తారని భావించి ఏర్పాట్లు చేయగా 600, 700 మంది వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. దీనికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి నిమ్మల తెలిపారు.

మత్తుతో.. జీవితం చిత్తు!

- పశ్చిమను వదలని గంజాయి
- దాడులు శూన్యం..
- విద్యార్థులే లక్ష్యం



తాడేపల్లిగూడెం క్రైం జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా సంక్రాంతికి సరదాగా గడిపే యువతకు గంజాయి కూడా తోడైంది. ఏరులై పారిన మద్యం, సారాతో పాటు అంతకు మించిన మత్తు ఇచ్చే గంజాయి గుట్టుగా వాడుతున్నారనేది బహిరంగ రహస్యం. విద్యా కేంద్రాలు, ఐటీ విద్యార్థులే లక్ష్యంగా గంజాయి సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్‌ల ద్వారా కేజీల కొద్ది గంజాయి తరలి వస్తున్నది. కేజీ గంజాయికి రూ.25వేల నుంచి రూ.50వేల వరకూ ఇస్తున్నారంటే ఈ గంజాయి మత్తు ఏమేర ఉందో అర్థం చేసుకోవచ్చు.

- కొంత కాలం క్రితం తాడేపల్లిగూడెం ఏపీ నిట్ విద్యార్థులు బర్త్‌డే పార్టీ చేసుకుంటూ కారులో వెళ్తుండగా కారు పెదతాడేపల్లి వద్ద డివైడర్‌ను ఢీకొట్టి ఆ కారు నడుపుతున్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కారులో ఉన్న విద్యార్థులతోపాటు తాడేపల్లి గూడెంకు చెందిన యువకుడు గంజాయి సప్లయ్ చేసే వాడని గుసగుసలు వినిపించాయి.
- భీమవరంలోని ఓ కళాశాల సమీపంలో విద్యార్థులు గంజాయి తాగుతూ ఊగుతున్నారని తల్లిదండ్రులకు తెలిసి అక్కడకు వెళ్లి చూడగా వారి పిల్లలు గంజాయికి బానిసలయ్యారని గ్రహించి వారిని ఆ కళాశాల మాన్పించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చే పరిస్థితి ఏర్పడింది.
- తాడేపల్లిగూడెంకు చెందిన తాపి పనిచేసే నలుగురు యువకులు రాజమండ్రిలోని ఓ లాడ్జిలో గంజాయి తాగుతూ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో వారి మూలాలు ఎక్కడ ఉన్నాయని విచారిస్తే వారు గంజాయిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నారని వారి ద్వారానే విద్యార్థులకు గంజాయి అందుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.
- తాడేపల్లిగూడెంలోని ఏపీ నిట్ సమీపంలోని ఎల్ అగ్రహారం ప్రాంతంలో ప్రతి వారం వీకెండ్‌లో విద్యార్థులు బయటకు వెళ్లి గంజాయితో ఎంజాయ్ చేస్తున్నారని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. వారికి హైవే, రైల్వేస్టేషన్‌ల ద్వారా అరకు, పాడేరు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దుల్లో పండించిన గంజాయి ఇబ్బడి ముబ్బడిగా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిపై పోలీస్ నిఘా పెట్టకపోగా దాడులు కూడా చేయడంలేదనేదనే ఆరోపణలు వస్తున్నాయి.

రైళ్లలో తరలింపు..

గంజాయి సెల్‌ఫోన్ బాక్సుల్లో, కాలేజి బ్యాగుల్లో పెట్టుకుని కేజీలు కేజీలు రైలులోనే తరలిస్తున్నట్టు సమాచారం. పోలీసులకు, రైల్వే పోలీసులకు ఎలాంటి అనుమానం లేకుండా జనరల్ భోగీల్లో విశాఖ నుంచి రైలు బయల్దేరేందుకు కొన్ని క్షణాల ముందు ప్లాట్‌ఫాంకు చేరుకుని రన్నింగ్ ట్రెయిన్ ఎక్కి ఈ మత్తు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గంజాయి తరలించేవారు వారానికి నాలుగు రోజులు ఈ తరహా తరలింపు సాగుతున్నాయనేది బహిరంగ రహస్యం. ఈ తరహా గంజాయి తాడేపల్లిగూడెంతోపాటు, భీమవరం, తణుకు, నరసాపురం, ఆకివీడు తదితర ప్రాంతాల్లో గంజాయి గుప్పుమంటోంది.

ఆపన్నులకు కుల సంఘాలు అండగా ఉండాలి

కార్మికశాఖ మంత్రి సుభాష్



ఆర్థిక సాయం అందిస్తున్న మంత్రి సుభాష్

నరసాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఇతర కులస్థులతో సోదర భావంతో ఉంటూ కులంలో ఎవరికైనా ఇబ్బందులు వస్తే మేము ఉన్నామని కుల సంఘాలు భరోసాగా నిలవాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సీతారాంపురంలో శెట్టిబలిజ యువసేన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కేన్సర్ రోగి వైద్యం కోసం సేకరించిన రూ.2.22 లక్షల ఆర్థిక సాయాన్ని బాధి త కుటుంబ సభ్యులకు మం త్రి అందించి మాట్లాడారు. మెడికల్ క్యాంపులు, చదువు ల్లో వెనుకబడిన, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవార్ని ఆదుకునేందుకు యువత ముందుండాలన్నారు. విద్యతోనే గౌరవం వస్తుందని, అది మిగిలిన వారికి స్ఫూర్తిగా ఉంటుందన్నారు. గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, పాలా రాంబాబు,కుక్కల శ్రీను, కుడిపూడి పాల్గొన్నారు

ఎందుకీ లింగ వ్యత్యాసం

- కాళ్ళలో 1000 మంది పురుషులకు 804 మంది మహిళలు .. అధికారుల ఆరా



కాళ్ళ పీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న వైద్యాధికారి డాక్టర్ సునీల్

కాళ్ళ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కాళ్ళ మండలంలో అసాధారణ రీతిలో వచ్చిన లింగ నిష్పత్తిలో వ్యత్యాసంపై అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నెల 20న భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి అధికారులతో నిర్వహించిన సమావేశంలో గణాంకాల నివేదిక ప్రకారం కాళ్ళ మండలంలో లింగ నిష్పత్తిలో 1000 మంది పురుషులకు 804 మంది స్త్రీలు మాత్రమే ఉన్నట్లు అసాధారణ వ్యత్యాసం కనిపించింది. మహిళల సంఖ్య తగ్గడానికి కారణాలు ఏమిటనే దానిపై ఆరా తీస్తున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం లింగ నిష్పత్తి 1000 మందికి 993 ఉంది. 2011 ప్రకారం 1000 మందికి 997 ఉన్న నిష్పత్తి 804గా రావడంపై గర్భస్థ పిండ పరీక్షలు జరుగుతున్నాయా? ఆడపిల్లలను వద్దనుకుంటున్నారా? లేదా కాళ్ళ మండలంలో మగ పిల్లల జననాల సంఖ్య అధికంగా ఉందా, ఇతరత్రా కారణాలు ఇందుకు కారణమా.. ఇలా ఎన్నో ప్రశ్నలను అధికారులు చర్చించుకుంటున్నారు. కాళ్ళ పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి డా. ఎస్.సునీల్‌కుమార్ బుధవారం వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశారు. అదేవిధంగా గడిచిన ఏడాదిలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాల్లో ఆడ, మగ బిడ్డల సంఖ్యను తెలుసుకున్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ.. చిత్రంలో కలెక్టర్ నాగరాణి ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు ఆస్పత్రి సమస్యలు పరిష్కరిస్తాం

తణుకు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయల గురించి చర్చించడం జరిగిందని తణుకు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం తణుకు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆసుపత్రి సేవలు విషయంలో మూడవ స్థానంలో ఉందన్నారు. ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు, సిబ్బంది కొరత వంటి విషయాలను తొందర్లోనే పరిష్కరిస్తామన్నారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఇక్కడ ఆసుపత్రిలో భవనాలు కొరత, బ్లడ్ బ్యాంకు విషయంలో తక్కువ సమయంలోనే పరిష్కరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి రూ.కోటి 50లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దానిలో వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధిని వైసీపీ పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. జిల్లా ఆసుపత్రి స్థాయిలో ఐసీయూ, సిటిస్కాన్. ట్రామాకేర్ సెంటర్, ఎంఆర్ఐ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామన్నారు. బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేశామని, దానికి నిధులు కేటాయించామని త్వరలోనే అందరికి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెలగల అరుణ పాల్గొన్నారు.

58 ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు జారీ

ఏలూరు అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో రెండు రకాల స్కీంలలో కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్ విధానాల్లో మొత్తం 58 ఉద్యోగ నియామకాలకు డీఎంహెచ్‌వో డాక్టర్ మాలిని బుధవారం వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేశారు. జాతీయ పట్టణ ఆరోగ్య పథకం(ఎన్‌యుహెచ్‌ఎం)కింద ఏడాది కాలపరిమితికి లోబడి కాంట్రాక్టు విధానంలో ఫార్మసిస్టు పోస్టులు 7, ల్యాబ్ టెక్నీషియన్ 1, అవుట్ సోర్సింగ్ విధానంలో డేటాఎంట్రీ ఆపరేటర్ 6, లాస్ట్‌గ్రేడ్ సర్వీస్ 4 పోస్టులు కలిపి మొత్తం 18 ఉద్యోగనియామకాలకు అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. వీటితోపాటు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా(పీహెచ్‌సీ)ల్లో ఏడాది కాలపరిమితికి లోబడి కాంట్రాక్టు విధానంలో 10 ల్యాబ్ టెక్నీషియన్, అవుట్ సోర్సింగ్ విధానంలో 30 ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ పోస్టుల భర్తీకి కూడా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు వివరించారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల వెబ్‌సైట్లలో పొందుపర్చిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని, విద్యార్హతలు, అన్ని సర్టిఫికెట్ల ఒక జిరాక్స్ సెట్‌ను జతచేసి, రూ.300లకు 'డీఎంహెచ్‌వో, ఏలూరుజిల్లా, ఏలూరు' పేరిట డిమాండ్ డ్రాఫ్టును తీసుకుని ఈ నెల 23 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పోస్టుల సంఖ్య తగ్గించడం లేదా పెంచడానికి కలెక్టర్ అధ్యక్షతన గల జిల్లా నియామకపు కమిటీ (డీఎస్‌సీ)కి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేశారు.

25న ఛాంబర్స్‌లో మెగా జాబ్ మేళా



వివరాలు చెబుతున్న కళాశాల యాజమాన్యం

పాలకొల్లు అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన మెగా జాబ్ మేళా (ఉద్యోగ దిక్సూచి) నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, పాలకవర్గ చైర్మన్ కేవీఆర్ నరసింహారావు తెలిపారు. కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జాబ్‌మేళాకు ఐటీ కంపెనీలు, బ్యాంకింగ్ సెక్టార్లు, కెమికల్ ఇండస్ట్రీస్, లాబ్స్ తదితర కంపెనీలు 20నుంచి 25 వరకు వచ్చి ఇంటర్వ్యూలు చేస్తారని తెలిపారు. సుమారుగా 1500 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు హాజరు కావచ్చుని వారు వెల్లడించారు. ఎస్ఎస్‌సీ, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ,బీటెక్, పీజీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈమెగా జాబ్ మేళాను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, కలెక్టర్ సి.నాగరాణి ప్రారంభిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు 98497 12739, 99120 46234 ఫోన్‌లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

శ్మశాన వాటికపై ఆందోళన విరమణ

తణుకు రూరల్, జనవరి 22, (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికలో చెట్ల తొలగింపులో ఏర్పడిన వివాదం బుధవారం అధికారుల జోక్యంతో సమసిపోయింది. మునిసిపల్ కమీషనర్ టి. రామ్ కుమార్ ఆందోళన కారులతో మాట్లాడారు. ఎస్సీ శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శిబిరం వద్దకు చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో మునిసిపాలిటి నిధులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళన కారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఐను కోరారు. దీనితో నిబంధనల ప్రకారం కేసులను పరిశీలించి ఎత్తివేస్తామని సీఐ హామీ ఇవ్వడంతో బుధవారం నాడు ఆందోళనను విరమించారు.

పేకాట క్లబ్‌ను మూయించాలని వినతి



కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్, గ్రామస్థులు

నరసాపురం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పేకాట క్లబ్ పై నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామస్థులు కథంతొక్కారు. సర్పంచ్ దొండపాటి వెంకట్, మాజీ ఓబీసీ రాష్ట్ర చైర్మన్ పెండ్ర వీరన్న, మాజీ సర్పంచ్ అయ్యప్పనాయుడు, మాజీ ఎంపీటీసీ కొండేటి త్రినాథ్‌ల ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శనగా వెళ్లి కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. కొంతకాలంగా గ్రామ సెంటర్‌లో యూత్‌క్లబ్ పేరిట జూదం నిర్వహిస్తున్నారు. ఇటీవల పండుగ సమయాల్లో ఈక్లబ్‌లో విచ్చలవిడిగా పేకాట జరిగిందని, మళ్లీ ఇక్కడ ఇటువంటి జూదం జరగకుండా శాశ్వతంగా మూయించి వేయాలంటూ గ్రామ కార్యదర్శికి గ్రామస్థులంతా విన్నవించారు. ఇటువంటి సంస్కృతి గ్రామంలో గతంలో ఎన్నడూ లేదని, యువత చెడుమార్గాలపై మళ్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్లబ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై కార్యదర్శి శ్రీనివాస్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళతానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆకన ఏసు, జేవీఆర్, ఎం రమణ, ఎన్.వర్మ పాల్గొన్నారు.

యలమంచిలి ఇన్‌చార్జి ఎంపీపీగా గొల్లపల్లి



యలమంచిలి, జనవరి 22(ఆంధ్రజ్యోతి):యలమంచిలి ఇన్‌ఛార్జ్ ఎంపీపీగా గొల్లపల్లి శ్రీనివాసరావు ఈ నెల 24న బాధ్యతలు స్వీకరించనున్నట్టు ఎంపీడీవో ఎన్.ప్రేమాన్విత తెలిపారు. 2021లో జరిగిన ఎన్నికల్లో ఎంపీపీ స్థానాన్ని వైసీపీ పార్టీ కైవసం చేసుకోగా యలమంచిలి-2 ఎంపీటీసీ రావూరి వెంకటరమణ, ఏనుగువానిలంక ఎంపీటీసీ వినుకొండ ధనలక్ష్మి చెరో రెండున్నరేళ్ల పంచుకోవాలని ఒప్పందం చేసుకున్నారు. మొదటి రెండున్నరేళ్ల వెంకటరమణ బాధ్యతలు చేపట్టి 2024 మార్చిలో పదవికి రాజీనామా చేశారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ ఉండటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నిక జరగలేదు. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీ-1 శ్రీనివాసరావు ఇన్‌ఛార్జ్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

క్రైమ్ కార్నర్

రైలు ఢీకొని వ్యవసాయ కూలీ మృతి



పైడిరాజు (ఫైల్)

తాడేపల్లిగూడెం రూరల్/పెంటపాడు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నవాబుపాలెం వద్ద రైల్వే ట్రాకు దాటుతుండగా పెంటపాడు మండలం ప్రత్తిపాడుకు చెందిన కూలి పెనుమాక పైడిరాజు (45) మృతి చెందిన ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 20వ తేదీన రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడని రైల్వే పోలీసులు సమాచారంతో పేపర్‌లో పడిన వార్తల ఆధారంగా కుటుంబ సభ్యులు పైడిరాజుగా గుర్తించారు. పైడిరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కూలిపనులు చేసుకుని జీవించే పైడిరాజు పనికి వెళ్తుండగానే మృతి చెందడం కుటుంబ సభ్యులను శోకసంద్రంలో ముంచేసింది. జీఆర్‌పీ ఎస్సై పి.అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

భీమవరం క్రైం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): భీమవరం ఒకటవ పట్టణానికి చెందిన మైనర్ బాలిక ఈ నెల 17వ తేదీ నుంచి కనిపించకుండాపోవడంతో పోలీసులు చాకచక్యంగా కేసును ఛేదించారు. వన్‌టౌన్ ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మొబైల్ లోకేషన్, ప్రత్యేక బృందాలు, ఇంటిలిజెన్స్ సమాచారంతో పాలకొల్లు బస్టాండ్ వద్ద ఉన్నట్లుగా గుర్తించారు. అనంతరం ఆ బాలికను భీమవరం తీసుకువచ్చి విచారించగా ఇంట్లో వారు పనుల కోసం బయటకు వెళ్ళిన సమయంలో ఒక వ్యక్తి పరిచయమయ్యాడని, ఆ యువకుడి మాటలు నమ్మి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయినట్లుగా తెలిపింది. తర్వాత ఆ యువకుడు నిర్బంధించాడని విచారణలో తేలింది. తల్లిదండ్రులు పిల్లలను అనుక్షణం పర్యవేక్షణ చేసుకోవాలని కంటికి రెప్పలా కాపాడుకోవాలని వన్‌టౌన్ సీఐ నాగరాజు సూచించారు.

అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్య

ఏలూరు క్రైం, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : చింతలపూడి ప్రగడవరం గ్రామానికి చెందిన కొనకళ్ళ శ్రీనివాసరావు (39) భార్య లక్ష్మి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వ్యవసాయం చేయడానికి అప్పుల పాలయ్యాడు. వీటిని తీర్చే మార్గం కానరాక ఈనెల 21వ తేదీ రాత్రి పురుగు మందుతాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతనిని చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్ళగా మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

కట్నం వేధింపుల కేసులో నకిలీ జడ్జి అరెస్టు



నిందితుడిని అరెస్టు చేసి వివరాలు చెబుతున్న డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్

ఏలూరు క్రైం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జడ్జినంటూ మోసం చేసి యువతిని పెళ్లి చేసుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ బుధవారం రాత్రి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భగవతీనగర్‌కు చెందిన నామాల నరేందర్ (33) ఇతను ఒక మ్యాట్రిమోనీకి తన బయోడేటా పంపించారు. తాను జడ్జినని తెలంగాణలో పనిచేస్తున్నానని చెప్పి వివరాలు పెట్టాడు. ఏలూరు కొత్త పేటకు చెందిన సామంతుల నిర్మలకు 2019లో మేట్రిమోని ద్వారా అతను పరిచయం అయ్యాడు. ఆ పరిచయంతో పెళ్ళి చేసుకుంటానని నమ్మించాడు. అయితే అతను జడ్జి అని చెప్పడంతో ఇరువురు కుటుంబ సభ్యులు మాట్లాడుకుని 2022లో రూ.75 లక్షలు కట్నం అడగగా రూ.25 లక్షలు ఇచ్చి వివాహం చేశారు. కొంతకాలం ఖమ్మంలో కాపురం పెట్టారు. ఆ తరువాత అతను అప్పటికే పలువురికి కోర్టులలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, ఉప్పల్, చాందానగర్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదు కావడంతో అతనిని అరెస్టు చేశారు. అంతేకాకుండా నిర్మలను రూ.50 లక్ష లు తీసుకురావాలని వేధింపులకు గురి చేస్తున్నాడు. అతను జడ్జి కాదని తెలుసుకున్న నిర్మల గత నెల నవంబర్ 12న ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐ కాంతి ప్రియ కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నామాల నరేందర్ పోలీసులకు చిక్కకుండా పరీరాలో ఉన్నాడు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నాడని గుర్తించి ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం రైలు ఆగిన వెంటనే అతనిని మహిళా ఎస్ఐ వి.కాంతిప్రియ అరెస్టు చేశారు. అతని వద్ద నకిలీ జడ్జి ఐడీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వివిధ రకాల చిరునామాలతో అతని దగ్గర కార్డులు ఉండడాన్ని గుర్తించారు.

ఇసుక లారీల అడ్డగింత

పెనుగొండ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పెరవలి మండలం కడింపాడు ఇసుక ర్యాంప్‌లో లారీలకు లోడింగ్ చేస్తూ ట్రాక్టర్‌లకు లోడింగ్ చేయడం లేదని ఆరోపిస్తూ ట్రాక్టర్ల యజమానులు బుధవారం పెనుగొండ మండలం దొంగరావిపాలెం వద్ద ఏటిగట్టుపై లారీలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ట్రాక్టర్ డ్రైవర్‌లు మాట్లాడుతూ ఇసుక రీచ్‌లలో ట్రాక్టర్‌లు ద్వారా ఇసుక ఉచిత ంగా తీసుకెళ్ళవచ్చని చెబుతున్నా ట్రాక్టర్‌లకు ఎందుకు లోడింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. ట్రాక్టర్‌లకు కూడా లోడింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ట్రాక్టర్‌లకు ఎగుమతులు చేయాలంటే సంబంధిత పంచాయతీ అధికారుల నుంచి అనుమతి పత్రం తెచ్చుకోవాలని నిర్వహకులు చెబుతున్నారని పేర్కొన్నారు. చర్చలు తర్వాత లారీలను వదిలేశారు.



సచివాలయంలో బ్యాటరీలు చోరీ

పెదవేగి, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : అం కన్నగూడెం గ్రామ సచివాలయంలో మూడు ఇన్వర్టర్ బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. సిబ్బంది మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని సచివాలయానికి తాళాలు వేసి వెళ్ళారు. తిరిగి బుధవారం ఉదయం వచ్చే సరికి తలుపులకు వేసిన తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోనికి వెళ్ళి చూడగా ఇన్వర్టర్ బ్యాటరీలు మూడు కనిపించలేదు. దీనిపై గ్రామ కార్యదర్శి కొడాలి శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ చెప్పారు.

మోటార్ సైకిల్ దొంగకు ఆరు నెలల జైలు

భీమవరం క్రైం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): భీమవరం ఒకటవ పట్టణంలో జరిగి న మోటార్ సైకిల్ దొంగతనం కేసులో నిందితుడికి కోర్టు ఆరు నెలల జైలుశిక్ష విధించింది. వన్‌టౌన్ ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది భీమవరం పట్టణానికి చెందిన గోను మోజేష్ మోటార్ సైకిల్ దొంగతనం చేయగా అతనిని అరెస్ట్ చేసి మోటార్ సైకిల్ రికవరీ చేశారు. అయితే ఆ కేసును బుధవారం విచారణ చేసిన సెకండ్ ఏజీఎఫ్‌సీఎం న్యాయాధికారి ధనరాజు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు తెలిపారు. ఈ కేసును ఏపీపీ అరుణ మాధవి వాదనలు వినిపించగా కానిస్టేబుల్ మురళీ సహకరించారు

బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు తీవ్రగాయాలతో మృతి చెందిన ఘటన తాడేపల్లిగూడెంలో బుధవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెంకు చెందిన ములకలపల్లి ఎలిషా (65) తాడేపల్లిగూడెం సీడబ్ల్యూసీ గోదాముల్లో కూలిగా పనిచేస్తున్నాడు. గోదాముల వద్దకు వెళ్లేందుకు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఎలిషాను ఓ వాహనం ఢీకొట్టింది. దీంతో కిందపడిపోయిన ఎలిషాను ఆర్టీసీ బస్సు లాక్కుపోవడంతో తీవ్రగాయా లయ్యాయి. వెంటనే ఆ వృద్ధుడిని తాడేపల్లి గూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారిం చారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ పోలిసులు వివరించారు

26న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్లో ఈ నెల 26 న ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ సౌజన్యంతో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం, ఉచిత చర్మ సంబంధిత వ్యాధుల శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కంతేటి వెంకటరాజు, డీటీడీసీ బాబు, చెరుకువాడ రంగసాయి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామాంజనేయులు శిబిరాన్ని ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొంటారని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో విజయవాడ మణిపాల్ హాస్పిటల్స్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. అలాగే మునిసిపాల్టీకి చెందిన పారిశుధ్య కార్మికులకు ఉచితంగా చర్మ వ్యాధి పరీక్షలను చేస్తారని తెలిపారు.

కార్యదర్శులే కీలకం

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకమని ఎంపీడీవో ఎం. విశ్వనాథ శర్మ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ కార్యదర్శుల సంఘ డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈవోపీఆర్డీ ఎం వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వి బ్రహ్మం, కార్యదర్శి బి. ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములమవుదాం

నరసాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములం కావాలని ఎల్‌బీ చర్లలో జరిగిన గ్రామసభలో గ్రామస్థులు నిర్ణయించారు. గ్రామంలో పన్నులు, శిస్తుల రూపంలో వచ్చిన రూ. 20 లక్షలతో రహదార్లను నిర్మించాలని తీర్మానించి పాలకవర్గంతో కూడా తీర్మానం చేయించాలని కోరారు. కార్యదర్శి లక్ష్మీపతిరాజు, మామాజీ, బొడ్డు ఆశిష్‌కుమార్, సంజీవరావు, శివ, బాబారావు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

అత్తిలి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్‌కు రూ. 75 లక్షలు మంజూరు చేసిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణను కలసి కృతజ్ఞతలు తెలిపారు. అత్తిలి క్లబ్ ప్రతినిదులు దాసం బాబ్జీ, సింగులూరి చంద్రశేఖర్, యాతం రాంబాబు, వర్ధినీడి శివ, సన్నిధి సూర్యనారాయణగుప్తా, కైండ్‌నెస్ సొసైటీ అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావు పాల్గొన్నారు.



సేవలందించిన వారిని సత్కరిస్తున్న దృశ్యం

సేవలందించిన వారికి సత్కారం

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20 న జరిగిన ఉచిత మెగా షుగర్ వ్యాధి వైద్య శిబిరంలో అభిమానులు అందించిన సేవలు అద్వితీయమని కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి, లండన్ వైద్యులు డా. వేణు అన్నారు. ప్రముఖ వైద్యుడు పీఆర్కే వర్మ, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి పర్యవేక్షణలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కు సహకరించి ఎంతో కృషి చేసిన ప్రభాస్ జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఉండి వాసుని, చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రామును శ్యామలాదేవి సత్కరించారు.

ఆక్వా రంగ సమస్యలు పరిష్కరించాలి

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆక్వా రంగ సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆక్వా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అధికారులను కోరారు. సంఘ అధ్యక్షుడు సీహెచ్. కృష్ణంరాజు, సెక్రటరీ జుంగా దాస్, సభ్యులు సుధా గణేష్, అనిమేష్‌లు బుధవారం ఆక్వా కార్పొరేషన్ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, మత్స్య శాఖ కమిషనర్ డోల శంకర్, రాష్ట్ర మత్స్య శాఖ ఉన్నత అధికారులను విజయవాడలో కలిసి ఆక్వా రంగ సమస్యలపై చర్చించారు. త్వరలో భీమవరంలో ఆక్వా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించే సదస్సుకు ఆహ్వానించారు.

గాదిరాజు బాబుకు గ్రంధి పరామర్శ



భీమవరం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): భీమవరం డీఎన్నార్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ గాదిరాజు బాబును మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి సోమరాజు మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా గ్రంధి మాట్లాడుతూ సోమరాజు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఎనలేని సేవలు చేశారని, ఆనాటి ఉన్నతాధికారులు సోమరాజు సేవలను వారి అనుభవాలను విస్తృతంగా ఉపయోగించుకున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, హరిబాబు తదితరులు బాబును పరామర్శించి సోమరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అందే కుటుంబానికి రంగరాజు పరామర్శ

ఆచంట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆచంట వేమవరానికి చెందిన చేనేత మాజీ డైరెక్టర్ వైసీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు అందే నాగ బసవన్న మృతి తీరని లోటని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం వేమవరంలో బసవన్న సంతాప సభకు హాజరై బసవన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వ్యాధిని సకాలంలో గుర్తించాలి

ఆకివీడు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : సరైన సమయంలో వ్యాధిని గుర్తించకపోవడ ం, నిర్లక్ష్యం చేయడం వల్లే కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని నెఫ్రాలజిస్ట్ డాక్టర్ భూపతిరాజు అశోక్‌వర్మ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఓపీ యూనిట్‌లో ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు సౌజన్యంతో దాత దాట్ల సత్యనారాయణరాజు సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రంలో బుధవారం ఏలూరుకు చెందిన వ్యక్తికి మొదటి డయాలసిస్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కిడ్నీ బాధితుడు మాట్లాడుతూ ఆకివీడులో డయాలసిస్ ఏర్పాటు చేయడం వల్ల ఉప సభాపతికి కృతజ్ఞతలు తెలిపారు.

అధికారిని బెదిరించిన ఆక్వా రైతుపై కేసు నమోదు

ఉండి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): డ్రెయినేజీ అసిస్టెంట్ ఇంజనీరును ఆక్వా రైతు బెదిరించిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఉండి ఎస్‌ఐ నజీరుల్లా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి డ్రైయినేజీ ఏఈ సోమిశెట్టి జయప్రకాశ్‌కు ఆక్వా రైతు ఒకరు ఫోన్‌చేసి బొండాడ డ్రెయిన్ గట్టు విషయంలో బెదిరించారని బాధితుడు ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



సరిపల్లెలో ప్రమాదభరితంగా కల్వర్టు

ఆదమరిస్తే అంతే..

ప్రమాదభరితంగా కల్వర్టు

పూర్తిగా ధ్వంసమైన సపోర్టు వాల్స్

హెచ్చరిక బోర్డుల్లేవు.. పట్టించుకోని అధికారులు

గణపవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గణపవరం - భీమవరం ఆర్‌అండ్‌బీ రహదారిలోని గణపవరం మండలం సరిపల్లె శివారులో పంటకాల్వపై నిర్మించిన కల్వర్టు శిథిలమై ప్రయాణికుల పాలిట యమగండంగా మారింది. గణపవరం నుంచి భీమవరం వెళ్ళే ఈ రహదారి నిరంతరం రద్దీగా ఉండటంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కనీసం సపోర్టు వాల్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, వాహనదారులు రోడ్డు మార్జిన్‌లోకి రావడంతో వాహనం అదుపుతప్పి పంటకాల్వలో పడిపోయి అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో పలు ద్విచక్ర వాహనాలు, ఒక లారీ, ఒక ట్యాక్సీ సపోర్టువాల్ లేక పంటకాల్వ గుంతల్లో పడి ప్రమాదాలకు గురయ్యాయన్నారు. భీమవరానికి రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికైన సపోర్టు వాల్స్ నిర్మించి ప్రమాదాల నుంచి కాపాడాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.



పిప్పరలో డ్రైన్ పూడికను ప్రారంభిస్తున్న ధర్మరాజు



కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను సన్మానిస్తున్న ఆరిమిల్లి



ఆస్పత్రిలో సదుపాయాలపై ఆరా తీస్తున్న బొలిశెట్టి

రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

గణపవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా యనమదుర్రు డ్రైన్‌లోకి ప్రవహించే ప్రధాన మురుగుకాల్వ పూడుకుపోయి రైతుల పాలిట శాపంగా పరిణమించిందని రైతుల విజ్ఞప్తి మేరకు బుధవారం పిప్పరలో డ్రైన్ తవ్వకం పనులు చేపట్టామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే తవ్వకం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ డ్రెయిన్ పూడికతీతతో రైతుల కష్టాలు తీరనున్నాయన్నారు. తవ్వకాలు చేపట్టడం పట్ల రైతులంతా ఎమ్మెల్యేను అభినందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, జనసేన నాయకులు తోట శ్రీనివాసరావు, కొలనువాడ శ్రీనివాసరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి వర్మకు ఆరిమిల్లి సత్కారం

తణుకు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులుకు నిధులు కేటాయింపు లో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి రూ. కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ విధంగా ముందుకు వెళుతుందో అందరికి తెలుసున్నారు. ప్రధాని మోదీ సహకారంతో చంద్రబాబు, పవన్ చేపట్టిన పనుల్లో ముఖ్యంగా స్టీల్ ప్లాంటు పరిరక్షణ కోసం శ్రీనివాస వర్మ చేసిన కృషి మరువలేనిదన్నారు. అత్తిలిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు రూ. 75 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఇరగవరంలో దీర్ఘకాలిక సమస్యగా ఉన్న శ్మశాన వాటికకు 20లక్షల వెంటనే మంజూరు చేయడం జరిగిందన్నారు. వేల్పూరులో అగ్రాయి చెరువు అబివృద్ధికి రూ. 25 లక్షలు, చిట్టూరి ఇంద్రయ్య వాకింగ్ ట్రాకు నిర్మాణ నిమిత్తం రూ. 30లక్షలు కేటాయించడం జరిగిందని వివరించారు. కొత్తగా బీజేపీ అధ్యక్షురాలుగా నియమించిన ఐనంపూడి శ్రీదేవి కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వార్డుల్లోని రోగుల వద్దకు వెళ్లి ఆసుపత్రిలో అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో డయాలసిస్ రోగుల తాకిడి ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ద్వారా రూ.2 కోట్ల నిధులతో డయాలసిస్ సదుపాయం పెంచుతామన్నారు. రోగులకు ఏమైనా సమస్యలుంటే ఆసుపత్రి వద్ద తన ఫోన్ నెంబర్ ఏర్పాటుచేస్తామని దానికి ధైర్యంగా ఫోన్ చేయవచ్చన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ తాతారావు, కూటమి నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత ఎన్నికల గుర్తు కేటాయింపుపై హర్షం

తాడేపల్లిగూడెం అర్బన్: జనసేన పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజుగ్లాసును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం పట్ల బొలిశెట్టి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద అయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పోరాటానికి ఇది సంకేతమన్నారు. కేంద్ర ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. వర్తన పల్లి కాశి, పుల్లా బాబీ, అడపా ప్రసాద్, యాత్రపాటి రాజు, మైలవరపు రాజేంద్రప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు కోలా మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకిశోర్‌ను సత్కరించిన దృశ్యం

అక్కినేని కృష్ణకిశోర్‌కు సత్కారం

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ మెరిట్ స్కూల్ అధినేత అక్కినేని కృష్ణకిశోర్ రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అభినందన సత్కారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ నాయకుడు మెంటే పార్థసారథి మాట్లాడుతూ కృష్ణకిశోర్‌కు అవార్డు రావడం భీమవరం పట్టణానికి గర్వకారణమని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల నాయకులు చేబ్రోలు నాగేశ్వరరావు, ఏడుకొండలు, నందమూరి రాజేష్, అల్లూ రామకృష్ణ. చిరు పవన్ తేజం నాయకులు ఉండవల్లి రమేష్ నాయుడు, చల్లా రాము, బాబీ కృష్ణ కిశోర్ సేవలను కొనియాడారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ ఏడాది కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి కాకతీయ మెరిట్ స్కూల్ అధినేత కృష్ణ కిశోర్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారని, ఫిలిం ఇండస్ట్రీస్ అధినేతలు, ఎఫ్‌టీపీసీ సభ్యులు ఈ అవార్డును కృష్ణ కిశోర్‌కు అందించారని తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం తన జీవితంలో గొప్ప అనుభూతి అని కృష్ణకిశోర్ అన్నారు.



డీడీని డీపీవోకు అందజేస్తున్న ఈవోపీఆర్డీ మూర్తిబాబు

రెడ్‌క్రాస్ సొసైటీకి విరాళం

పాలకొల్లు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పాలకొల్లు మండలం నుంచి రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.63వేలు డీడీని జిల్లా పంచాయతీ అధికారి అరుణశ్రీకి బుధవారం పాలకొల్లు మండల ఈవోపీఆర్డీ మూర్తిబాబు అందజేశారు. ఇందులో రూ.40వేలు చింతపర్రు గ్రామం నుంచి, మిగిలినది మండలం నుంచి సేకరించి రెడ్‌క్రాస్ సొసైటీకి అందచేస్తున్నట్లు తెలిపారు.



రీ సర్వేను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో దాసిరాజు

రీ సర్వేలో పొరపాట్లు రానివ్వద్దు: ఆర్డీవో

పోడూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మట్టపర్రులో బుధవారం రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న రెండో విడత రీ సర్వేను నరసాపురం ఆర్డీవో దాసి రాజు పర్యవేక్షించారు. ముందుగా గ్రామ రెవెన్యూ భూ రికార్డులను పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా రీ సర్వేను పూర్తి చేయాలని సర్వేయర్లు, అధికారులను ఆదేశించారు. పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఆర్‌ఐ రాంబాబు, వీఆర్వో వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సహకరించాలి : జేసీ

తణుకు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిర్వహించే భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. . బుధవారం తణుకు మండలం కొమరవరంలో చేపట్టిన భూ రీ సర్వే పనులను పరిశీలించి సర్వే సిబ్బందితో మాట్లాడుతూ భూరీ సర్వేకు కొమరవరం పైలట్ గ్రామంగా ఎంపికైందని, సర్వే భూ యజమానుల సమక్షంలోనే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు హాజరై తమ భూ హద్దులు వారే చూపించాలని కోరారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కౌసర్ బానో, తహసీల్దార్ అశోక్ వర్మ, మండల సర్వేయరు దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఇరగవరం: రీసర్వే చేపట్టే ముందు రైతులకు ముందస్తు సమాచారం తెలియజేసి రైతు సమక్షంలోనే సర్వే చేయాలని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొదలాడలో నిర్వహిస్తున్న రీసర్వేను ఆయన బుధవారం పరిశీలించారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కౌసర్ బానో, తహసీల్దార్ సుందర రాజు, రీ సర్వే డీటీ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, విధులపై అవగాహన

పాలకొల్లు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): చింతపర్రు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు బుధవారం బాలల గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పాలకొల్లు ఈవోపీఆర్డీ మూర్తి బాబు పాల్గొని బాలలకు హక్కులు, విధులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. హైస్కూల్ ఉపాధ్యా యులు, బాలికలు పాల్గొన్నారు.



హతురాలి కుమారుడికి చెక్కును అందిస్తున్న దృశ్యం

రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందజేత

పాలకొల్లు అర్బన్, జనవరి 22 ఆంధ్రజ్యోతి): గత ఏడాది 6వ వార్డు బోండాడ వారి వీధిలో వృద్ధురాలైన కలిశెట్టి అనసూయమ్మ హత్యకు గురైన విషయం విదితమే. దీనిని నియోజకవర్గ వైసీపీ నాయకుడు గుడాల గోపి అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన పార్టీ అధ్యక్షుడు జగన్ రూ.10 లక్షలు చెక్కు పంపడంతో పార్టీ కార్యాలయంలో వృద్ధురాలి కుమారుడు విశ్వనాథ్‌కు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.



కాళ్ళకూరు వెంకన్న హుండీ లెక్కింపు

కాళ్ళ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కాళ్ళకూరు గ్రామంలోని స్వయంభూ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం హుండీలు లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 97 రోజులకుగాను రూ. 21 లక్షల 31 వేల 807 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి, ఆకివీడు సమూహ దేవాలయాల ఈవో అల్లూరి సత్యనారాయణరాజు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళా మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది హుండీలు లెక్కించినట్లు ఈవో తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పాలకొల్లు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): చింతపర్రు గ్రామంలో పారిశుధ్య పనులను ఈవోపీఆర్డీ మూర్తిబాబు పరిశీలించారు. సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, కార్యదర్శి శివరామకృష్ణ, పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ

పథకాలను వినియోగించుకోవాలి

పాడి రైతులకు జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ సూచన

భీమవరం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ సూచించారు. బుధవారం తుందుర్రులో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుంచి పశువులను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా వేసే టీకాలను పశువులకు అందేలా చూడాలన్నారు. అనంతరం దూడల ప్రదర్శన నిర్వహించారు. సర్పంచ్ ఆరేటి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు రూరల్: లాభసాటిగా ఉన్న పాడిపరిశ్రమ పట్ల రైతులు శ్రద్ధ వహించాలని పశు వైద్యురాలు సత్యభార్గవి అన్నారు. దుంపగడపలో జరిగిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూతనిస్తుందని తెలిపారు. అనారోగ్యం, గర్భకోశవ్యాధి ఉన్న పశువులకు ఉచితంగా చికిత్స అందించామన్నారు. ఎంపీటీసీ నాగబాబు పాల్గొన్నారు.

పెంటపాడు: ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పీతల సత్యనారాయణ అన్నారు. ముక్తేపురంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 100 పశువులకు నట్టల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ మహేష్ తెలిపారు.

నరసాపురం రూరల్: మండలంలో ఈ నెల 31 వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ ఏడీఈ డాక్టర్ సుధాకర్ తెలిపారు. పాలదిగుబడి పెంపు, పశువులకు టీకాలు తదితర విషయాలపై అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. బుధవారం కొప్పర్రు, సీతారాంపురం నార్త్, కే బేతపూడి గ్రామాల్లో శిబిరాలు నిర్వహించి పాడి రైతులకు సూచనలిచ్చామన్నారు.

అత్తిలి: అత్తిలి గ్రామ పంచాయతీ పరిధిలోని బొంతువారిపాలెంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని జంతు సంక్షేమ సంఘం డైరెక్టర్ అల్లి అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పశువులకు, కోళ్ల, కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు ఎప్పటికప్పుడు వేయించుకోవాలన్నారు. గేదెలకి, ఆవులకి 50 గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు, కోళ్ళకి 125 కొక్కెర వ్యాధిని టీకాలు సిబ్బంది వేశారు. దూడలకు నట్టల నివారణ, చూడు కట్టని పశువులకి పరీక్షలు చేసి ఉచితంగా మినరల్ మిక్చర్, మందుల్ని అందజేశారు. ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె. నరసింహారావు 22 గేదెలకి చూడు పరీక్షలు చేశారు. పశు సంవర్ధకశాఖ ద్వారా చేపట్టే పలు పథకాలను ఆయన వివరించారు.

యలమంచిలి: ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇలపకుర్రు సర్పంచ్ కొండేటి జీవరత్నం అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇలపకుర్రు, మట్లపాలెం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు బుధవారం నిర్వహించారు. శిబిరాలకు ముఖ్య అతిథులుగా ఇలపకుర్రు సర్పంచ్ జీవరత్నం, నార్నిమెరక సర్పంచ్ లక్ష్మీ పాల్గొన్నారు. పశువైద్యాధికారి చంద్రశేఖరరెడ్డి, సిబ్బంది సుమారు 90 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ కడలి సునీత తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: రైతులు పశుపోషణలో వైద్యుల సూచనలు పాటించాలని సర్పంచ్ చుక్కా అప్పారావు అన్నారు. బుధవారం సీహెచ్.అగ్రహారంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పశువులకు వివిధ పరీక్షలు చేసి రైతులకు సూచనలిచ్చారు. నట్టల నివారణ మందులు అందజేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.నాగజ్యోతి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుడ్డ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇలపకుర్రులో పశువైద్య పరీక్షలు

ఇంటర్వ్యూ..

బ్రేక్ పర్మిట్లు రెన్యువల్ చేస్తున్నాం



ఎం. వెంకటేశ్వరరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, పాలకొల్లు

- **లైసెన్స్, సీ-బుక్ కార్డులు అందుబాటులో ఉన్నాయా?**

జవాబు: సి-బుక్, లైసెన్సు కార్డుల కోసం వాహన దారుల నుంచి రెండు నెలలుగా డబ్బు కట్టించుకుంటున్నాం. ప్రభుత్వం నుంచి రాగానే వారి ఇళ్ళకు పంపుతాం.

- **బస్సులు, లారీలు, ఇతర వాహనాల బ్రేక్ పర్మిట్లు తనిఖీలు చేస్తున్నారా?**

జవాబు: స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలకు బ్రేక్ అయిపోతే వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేసి బ్రేక్ పర్మిట్లు వెంటనే రెన్యువల్ చేస్తున్నాం.

- **డ్రైవింగ్ లైసెన్సుపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారా?**

జవాబు: డ్రైవింగ్ లైసెన్స్‌పై స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. అవగాహన కల్పించి, లైసెన్స్‌లేని వారికి డ్రైవింగ్ లైసెన్సు మంజూరు చేస్తున్నాం.

(ఆంధ్రజ్యోతి-పాలకొల్లు టౌన్)

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉండి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఈఈ ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కారణంగా భీమవరం డివిజన్ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో గల భీమవరం అర్బన్, భీమవరం రూరల్, పాలకోడేరు, ఉండి, ఆకివీడు, వీరవాసరం, కాళ్ల మండలాల్లో సరఫరాకు ఉండందని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రేషన్ సక్రమంగా ఇవ్వండి

ఆకివీడు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రేషన్ కార్డుదారులకు డీలర్లు, ఎండీయూలు సక్రమంగా సరుకులు అందజేయాలని తహసీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ భవనంలో రేషన్ డీలర్లు, ఎండీయూలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొంత మంది ఎండీయూలు కార్డుదారులు దగ్గరకు వెళ్ళి ఇవ్వకుండా రేషన్ దుకాణాల దగ్గరే సరుకులు ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. డీలర్లు రిజిష్టర్లు, ధరల పట్టికలు సక్రమంగా ఉండాలన్నారు. ఎండీయూలు అమ్మకాలు తరువాత డీలర్లకు నగదు చెల్లించాలన్నారు. సూపరింటెండెంట్ ఫరూఖ్, పౌరసరఫరాల అధికారి మహేష్, డీలర్ల సంఘం అధ్యక్షుడు కొట్టు మాణిక్యాలరావు, డీలర్లు, ఎండీయూలు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల వితరణ

పెనుగొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మదర్ థెరిస్సా స్ఫూర్తితో సేవే లక్ష్యంగా కమిటీని ఏర్పాటు చేశామని వెంకట్రామపురం మదర్ థెరిస్సా సేవా సమితి నిర్వాహకులు దిగుమర్తి సతీష్, కొనుకు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పెనుగొండ, వెంకట్రామపురం గ్రామాల్లో పేదలకు పండ్లు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ

భీమవరం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : భీమవరం రెండో పట్టణ పరిధిలోని నెహ్రూపేటలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ కోదండ రామాలయంలో అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా సామూహికంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, రామ నామ జపం, భరతమాత పూజా కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు.

లక్ష తమలపాకుల పూజ

పాలకొల్లు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో బుధవారం అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు లక్ష తమలపాకులు పూజను నిర్వహించారు. మూల మంత్ర హోమం నిర్వహించారు. దేవరపల్లి గోవిందరాజులు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అన్న సమారాధన నిర్వహించారు. ధర్మకర్త శ్రీరెడ్డి సత్యప్రసాదు, ఉంగరాల లక్ష్మీనరసింహారావు, దేవరపల్లి చినరామకృష్ణ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ఆచంట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాల రాముడ్ని ప్రతిష్ఠించి బుధవారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక కచేరి సెంటర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్నసమారాధనలో అనేక మంది పాల్గొనగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

పొలాల పరిశీలన

పెనుగొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలంలో రబీ సీజన్‌లో ఇప్పటి వరకు 9720 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యాయని వ్యవసాయాధికారిణి పి. స్పందన తెలిపారు. బుధవారం పెనుగొండలోని అడ్డపుంత ప్రాంతంలో పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు. పరిమితికి మించి ఎరువుల వినియోగం ఉంటే పంటకు నష్టం జరుగుతుందన్నారు. నత్రజని ఎరువులు అధికంగా వాడటం వల్ల బ్యాక్టీరియా ఎండు తెగులు సోకే అవకాశం ఉందన్నారు.